

నినాదాలు చేస్తున్న పుట్ట మధూకర్

## మంత్రి పదవి ఉన్నా పైసా ప్రయోజనం లేదు

- 16 నెలల్లో 16 పైసల పనులు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలలో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించాం
- కేసీఆర్ స్ఫూర్తితో నియోజకవర్గంలో వెలుగులు నింపాలి..
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

మంథని, ఏప్రిల్ 27: ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే.. కేవలం అలంకార ప్రాయంగా మారిందే తప్ప పైసా కూడా ప్రయోజనం లేకుండా పోతున్నదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పుట్ట మధూకర్ నేతృత్వంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం ఎదురుగా బీఆర్ఎస్ జెండాను పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. అనంతరం సభకు తరలి వెళ్లే బస్సుల ముందు జెండా ఊపి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో మంథని నియోజకవర్గంలో వెలుగులు నింపేందుకు పార్టీ శ్రేణులు పని పని చేయాలని పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గం ప్రజలు ఒకే కుటుంబానికి అనేక సంవత్సరాలుగా పట్టం కడుతున్నా ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా 16 పైసల మందం కూడా పనిచేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీధర్‌బాబు నియోజకవర్గ అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. రజతోత్సవ సభకు ప్రజలు వెళ్లకుండా ప్రభుత్వం, అధికారులు అనేక విధాలుగా కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. అయినా దాదాపు 5వేల మందికి పైగా బీఆర్ఎస్ సోల్జర్స్, అభిమానులు, కార్యకర్తలతో సభకు తరలి వచ్చినట్లు చెప్పారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, శ్రీనివాస్‌రెడ్డి, ఎక్కటి అనంతరెడ్డి, ఎస్కే. యాకుబ్, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ,మాచీడి రాజుగౌడ్, గట్టయ్య, లక్ష్మణ్, ఆకుల రాజబాబు పాల్గొన్నారు.

## తెలంగాణ మహా నాయకుడు కేసీఆర్

- ఎన్ఆర్ఐ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్‌రెడ్డి



వ్యాళ్ల హరీష్ రెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్27: దగాపడ్డ తెలంగాణకు పెద్దదిక్కులా, రాష్ట్రానికి దశాదిశా నిర్దేశించే, మహా నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. రజతోత్సవ సభను పురస్కరించుకుని ఆదివారం అమెరికా నుంచి ఫోన్‌లో మాట్లాడారు. తెలంగాణ ప్రాంతం దశాబ్దకాలంగా అణచివేతకు గురైందని, ఈ క్రమంలో ఒక్కడిగా బయలుదేరి ముక్కోటి గొంతుకులను ఒక్కటిగా చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని కీర్తించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేండ్లపాటు అహోరాత్రులు కష్టపడి పని చేసి తెలంగాణను దేశంలోనే మొదటిస్థానంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అసత్య ప్రచారం చేసి, పూర్తిగా కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసిందేమీ లేదని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థ పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. కనీవినీ ఎరుగని రీతిలో జరుగబోయే రజతోత్సవ సభ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి వచ్చేటట్లు ప్రతి కార్యకర్త కృషిచేస్తారని వివరించారు.

## రజతోత్సవ సభకు తరలిన గులాబీ శ్రేణులు



నినాదాలు చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 27 : భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు గులాబీ నాయకులు తరలివెళ్లారు. పార్టీ 25వ వసంత వేడుకల్లో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన భారీ సభకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, టీబీజీకేఎస్ శ్రేణులు భారీ స్థాయిలో తరలివెళ్లారు. ముందుగా పట్టణంలోని పార్టీ, యూనియన్, ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం వేలాదిగా తరలివచ్చిన గులాబీ దండు కలిసికట్టుగా పార్టీ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, టీబీజీకెఎస్ ఉపాధ్యాక్షుడు ఐలీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మండల కిషన్ రెడ్డి, కోండ్ర స్టాలీన్‌గౌడ్, ఎరవెల్లి గోపాల్‌రావు, గూడెల్లి రాంచందర్, ముక్కెర మొగిలి, కుమార్‌నాయక్, ఎరవెల్లి శ్రీనివాస్‌రావు, నిమ్మతి సుమన్, తాళ్ల నరేందర్, పోతుల రాయమల్లు, చెరుకు ప్రభాకర్ రెడ్డి, దాసరి బాలరాజు పాల్గొన్నారు.

## వినియోగంలోకి రాకముందే ట్యాంక్ లీకేజీ



ట్యాంక్ నుంచి లీకేజీ అవుతున్న నీరు

ముత్తారం, ఏప్రిల్ 27: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంక్ నుంచి నీరు లీకేజీ అవుతుంది. మూడేళ్ల క్రితం మిషన్ భగీరథ కింద మండలంలో 7 ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. దాంట్లో మండల కేంద్రంలో రూ. 16లక్షలు వెచ్చించి 40వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచినీటి ట్యాంక్‌ను నిర్మించారు. నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ ట్యాంక్ కు మంచినీటి భగీరథ ఇన్నర్ కనెక్షన్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఇన్నర్ కనెక్షన్ ఇచ్చేందుకు రూ. 20లక్షలు మంజూరయ్యాయి. దీంతో అధికారులు మంచినీటి ట్యాంక్‌ను నీటిని నిల్వ చేసే విషయంపై పరీక్షించారు. ఓ రైతు బోరు బావి నుంచి మోటార్ ద్వారా ఆ ట్యాంక్ లోకి నీటిని ఎక్కించగా ఈ లీకేజీలను గుర్తించారు. ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురాకముందే లీకేజీలు అవడంపై పలువురు విమర్శలు గుప్పించారు. ట్యాంక్ నిర్మించే సమయంలో బాధ్యతా రాహిత్యమా లేక ఇన్ని రోజులు ఇన్నర్ కనెక్షన్ ఇవ్వని కారణంగా ఈ లీకేజీలు ఏర్పడ్డాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంతేగాకుండా లక్కారం గ్రామంలో రూ. 9లక్షలు వెచ్చించి అక్కడ కూడా మిషన్ భగీరథ కింద మంచినీటి ట్యాంక్ నిర్మించారని, దానికి కూడా ఇప్పటి వరకు ఇన్నర్ కనెక్షన్ ఇవ్వలేదు. దీనికి కూడా ఇన్నర్ కనెక్షన్ కోసం రూ. 18 లక్షలు మంజూరు అయ్యాయని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు.

## ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడింది కేసీఆరే

- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకూ ప్రయోజనం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- రజతోత్సవ సభకు 5వేల మంది గులాబీ సైనికులు



నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు

గోదావరిఖని, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ పాలనలో తొలి తెలంగాణ సీఎంగా కేసీఆర్ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చి వారిని కడుపులో పెట్టుకొని కాపాడినట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ 25వసంతాల పండుగకు మాజీ ఎమ్మెల్యే నియోకవర్గంలో గులాబీ జెండాలను ఎగురవేసి ఛలో ఎల్కతుర్తిని ప్రారంభించి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో వృద్ధులకు రూ.2వేల పెన్షన్, కల్యాణలక్ష్మీ, మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి తాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతో వ్యవసాయం సస్యశ్యామలం చేశారని, రైతులకు 24గంటలు ఉచిత కరెంటు, సకాలంలో ఎరువులు, పెట్టుబడి సహాయం అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని, రాష్ట్ర ప్రజలు దిగులు పడుతూ మళ్లీ కేసీఆర్ పాలనను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో జరుగుతున్న పార్టీ రజతోత్సవ సభకు రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ సానుభూతి పరులు, ప్రజలు స్వచ్ఛందంగా 5వేల మందితో తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి, కౌశికహరి, పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, నూనె శరత్ కుమార్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ, బచ్చాల రాములు, ఆవునూరి వెంకటేశ్, కర్రీ ఓదెలు ఉన్నారు.



నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నాయకులు

## పథకాలు రావని బెదిరించడం సిగ్గు చేటు

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని ప్రజలను బెదిరించటం సిగ్గు చేటని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మండిపడడ్డారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఆదివారం జిలా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన వద్ద మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా ప్రజలు బయలుదేరుతుంటే కొందరు కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రావని బెదిరించడం అమానుష చర్య అని అన్నారు. ఎవరు బెదిరించినా, ఎన్ని కేసులు పెట్టినా బయపడేది లేదని.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా సభకు తరలినట్లు తెలిపారు. నియోజక వర్గం నుంచి దాదాపు 10వేల మంది తరలినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు ఉప్పు రాజ్ కుమార్, మొబిన్, బిక్షపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

# గులాబీ జాతరకు కదిలిన ఊరూ..వాడ



కాల్వశ్రీరాంపూర్ : సభకు వెళ్తున్న నాయకులు



పెద్దపల్లి రూరల్: నినాదాలు చేస్తున్ననాయకులు



ఓదెల : నినాదాలు చేస్తున్న నాయకులు

జూలపల్లి, ఏప్రిల్ 27 : ఊరూరా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జూలపల్లిలోని పాత బస్టాండ్ ప్రాంతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, ఏఎంసీ మాజీ చైర్మన్లు పాటకుల అనిల్, కంది చొక్కారెడ్డి, నాయకులు మేచినేని సంతోశ్‌రావు, తమ్మడవేని మల్లేశం, లోక రవీందర్‌రెడ్డి, తోట ముత్తులింగం, లాల్‌మహ్మద్, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, కొత్త శ్రీధర్, పొలగాని సతీశ్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు పెద్దపల్లి మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులతో వెళ్లారు.

ఎలిగేడు, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ స్రవంతీ మోహన్‌రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆవిర్భావ సభకు తరలి వెళ్లారు గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యం, నాయకులు బద్దం తిరుపతి రెడ్డి, కాంపల్లి బాపయ్య, వినోద్, బాసంపల్లి రాజేశం, న్యాతరి పోశాలు, నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి, ఏప్రిల్27: మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఎత్తున ఈఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, రైతులు తరలి వెళ్లారు. అల్ట్రాటెక్ సిమెంటు కర్మాగారం కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి ఆధ్వర్యంలో కర్మాగారం కార్మికులు, మండల పార్టీ అధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, అధికార ప్రతినిధి ముల్కలకొమురయ్య, బండారికిరణ్, ఎంఏ అతిక్, మాదాసు అరవింద్, గొండ్రచందర్, ఎండీ సర్వర్‌పాషా, ఖాదర్ తదితరులు వెళ్లారు.



జూలపల్లి : నినాదాలు చేస్తున్న రఘువీర్ సింగ్, నాయకులు

రామగిరి, ఏప్రిల్ 27 :ఎల్కతుర్తిలో నిర్వహించిన సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్‌కు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, నాయలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ముందుగా ఆయ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జండాలను అవిష్కరించా రు. అనంతరం బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో సభకు తరలినారు. రజతోత్సవ సభకు తరలిన వారిలో మాజీ జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్, తాజా మాజీ సర్పంచ్ లు బుర్ర పద్మ శంకర్ గౌడ్, పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, కొండవేన ఓదెలు యాదవ్, కుమార్, గాజుల ప్రశాంతి, బడికెల విజయ శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీటీసీలు మోడగోని ఉమా రాజన్న, ధర్మల రాజ సంపత్, నాయకులు మంథెన చంటి, రాచకొండ లక్ష్మన్, ఉదరి సదానందం, గోగుట మహేందర్ రేనుకుంట్ల సమ్మ య్య, గాజుల ప్రసాద్, కొండవేన ప్రభాకర్, దామెర శ్రీని వాస్, చిందం సమ్మయ్య, రమేష్, విజ్జగిరి భూమయ్య, నాగుల శ్రీనివాస్, గుండెల్లి రాజేశం, బొంకూరి పోశం ఉన్నారు.

మంథని రూరల్, ఏప్రిల్27: మండలంలోని 35 జీపీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో సభకు తరలి వెళ్లారు.

ముత్తారం, ఏప్రిల్ 27 : మండలంలోని హరిపురంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్, ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు కలిసి ఆదివారం ప్రధాన రహదారి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎల్కతుర్తికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, మాజీ సర్పంచ్ గాధం స్రవంతి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కూస మౌనిక, తాడూరి రమేశ్, అడ్డూరి భాస్కర్, అడ్డూరి లింగయ్య, కూస తిరుపతి, కూస శ్రీనివాస్, ఏజ్జ తిరుపతి, మెంగని మల్లేశ్, తాడూరి సంపత్, రామంచ రాజేశ్, తిత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



రామగిరి : నినాదాలు చేస్తున్న నాయకులు



పాలకుర్తి : గన్‌శ్యాందాస్‌నగర్‌లో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్మారం : నినాదాలు చేస్తున్న నాయకులు

## తనిఖీకి వస్తే డీఎంహెచ్‌వోపై కేసు

- లింగనిర్ధారణ సమాచారంతో ప్రైవేట్ దవాఖానలో సోదాలు
- యంత్రం గుర్తింపు.. సీజ్
- జిల్లా వైద్యాధికారి తనను అవమానించారని దవాఖాన సిబ్బంది ఫిర్యాదు
- విధులకు అడ్డుతగిలి, దుర్భాషలాడారని వైద్యులు, మాజీ మేయర్, మరో కాంగ్రెస్ నేతపై అధికారి కంప్లయింట్
- ఇరువర్గాలపై కేసు
- గోదావరిఖని పట్టణంలో కలకలం



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

గోదావరిఖని/ ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 27: పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో నిబంధనలకు విరుద్ధంగా గర్భస్థ లింగనిర్ధారణ స్కానింగ్ యంత్రం ఉందనే సమాచారంతో ఆదివారం డీఎంహెచ్‌వో అన్న ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో దాడులు చేశారు. స్కానింగ్ గదికి తాళం వేసి ఉండడంతో పగులగొట్టించి యంత్రాన్ని తహసీల్దార్, పోలీసుల సమక్షంలో సీజ్ చేయించారు. అయితే తనిఖీల టైంలో తనను రోగుల ముందు అవమానించారని, షర్ట్ కాలర్ పట్టుకోని లాక్కెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారని దవాఖాన సిబ్బంది చిప్పకుర్తి ఆనందం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, డీఎంహెచ్‌ఓపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు చేస్తున్న తనతోపాటు ఇతర అధికారులను సదరు దవాఖాన డాక్టర్ నాగిరెడ్డితోపాటు మాజీ మేయర్ డాక్టర్ బింగి అనిల్‌కుమార్, పిల్లల వైద్య నిపుణులు క్యాస శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు మహంకాళి స్వామితో పాటు మరికొంత మంది అడ్డుకున్నారని, దౌర్జన్యానికి దిగుతూ, దుర్భాషలాడారని డీఎంహెచ్‌ఓ ఫిర్యాదు చేశారు. దీంతో సదరు నలుగురితోపాటు మరికొంత మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా స్కానింగ్ యంత్రం ఉందనే సమాచారంతో తనిఖీలకు వచ్చిన జిల్లాస్థాయి అధికారిపై కేసు నమోదు కావడం, కౌంటర్‌గా వైద్యులు, మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులపై మరో కేసు నమోదు కావడం జిల్లాలో కలకలం రేపింది.

## గోదావరిఖని బంద్ ప్రశాంతం

కోల్‌సిటీ, ఏప్రిల్ 27: జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల హింసాత్మక చర్యకు నిరసనగా హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన గోదారిఖని బంద్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచి వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలంటూ నినదించారు. ప్రధాన వ్యాపార కూడళ్లలోని దుకాణాలను స్వచ్ఛందంగా బంద్ చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులకు ప్రతీకారంగా ఉగ్రవాదులను మట్టుబెట్టాలని వీహెచ్‌పీ కార్యదర్శి అయోధ్య రవీందర్ పిలుపునిచారు. పాకిస్థాన్ చర్యలను తిప్పికొట్టడానికి కేంద్రం ఏలాంటి నిర్ణయం తీసుకన్నా మద్దతు తెలుపుతామన్నారు. దేశంను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, మ్యాడగోని రవీందర్, ములుకుంట్ల శ్రీనివాస్, మునగాల సంపత్, లింగన్న, జలంధర్,రాజేష్, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## కార్మికుల వృత్తి పనులు బంద్



నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

జూలపల్లి, ఏప్రిల్ 27 : పర్యాటకులపై ఉగ్ర దాడిని నిరసిస్తూ జూలపల్లిలోని పద్మశాలీ భవన్‌లో ఆదివారం నివాళులర్పించారు. సంతాప సూచకంగా చేనేత, పవర్ లూమ్ కార్మికులు కులవృత్తి పనులు నిలిపివేసి బంద్ పాటించారు. సంఘం అధ్యక్షుడు మేర్గు రమేశ్, ఉపాధ్యక్షుడు కోడూరి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, కోశాధికారి మేర్గు కన్కయ్య, సహాయ కార్యదర్శి సంబారి ఆంజనేయులు, కార్యనిర్వహన కార్యదర్శి బైరి భూమయ్య, మహిళ అధ్యక్షురాలు కొండ విజయ, నాయకులు అందె రాజయ్య, ఉప్పుల తిరుపతి, పోశమల్లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI
O.S. No. 37 of 2025
Between:
Sunkari Rajitha & Others ...Plaintiff
AND
The GM/SOM ALP & Others ...Defendants
To,
All Concerned Defendant no.4
NOTICE
Whereas the above named Plaintiff have filed A suit for declaration, declaring the plaintiffs are the Legal Heirs of deceased late Upender Reddy, S/o.Chandra Reddy, against the defendants no.4
That the said case is posted on 06.05.2025 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
"By Order of the Court"
Sd/- KVLN Hari Babu & B. ANJANEYULU, Advocates
Manthani. Cell: 9014222255

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని నిరసన

గోదావరిఖని, ఏప్రిల్ 27: తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. మావోయిస్టులతో చర్చలకు కేంద్రం ముందుకు రావాలని వారు కోరారు. ఇక్కడ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేశ్, జిల్లా నాయకులు ఏ వెంకన్న, బీ అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, రాజేశం, కొండ్ర మొగిళి, గుండేటి మల్లేశం, బుచ్చమ్మ, మంగ, రవికుమార్, కొమురయ్య, కాంతయ్య, ప్రసాద్, రాయమల్లు, రాజనర్సు, సుధాకర్, పోచయ్య, స్వామి, నారాయణ, ప్రవీణ్ ఉన్నారు.